TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 157 | సోమవారం 01-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 | వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

# అవి భారతీయులకు గర్వకారణం..

## అనైమంగళం రాగి శాసనాలపై ప్రధాని మోదీ



- గుర్విందర్, అనిమేష్‌కు మోదీ అభినందనలు.
- 100 మీటర్ల పరుగులో కొత్త రికార్డులు.
- అనైమంగళం శాసనాలు భారత్‌కు తిరిగి వచ్చాయి.
- డాల్ఫిన్ రక్షకులను ప్రశంసించిన ప్రధాని.
- డాల్ఫిన్ అంబులెన్స్ సేవలపై ప్రశంసలు.
- ఎండలపై జాగ్రత్తలు పాటించాలని సూచన.
- మజ్జిగ, షర్బత్ వంటి పానీయాలు తీసుకోవాలని సూచించారు.

భారత అథ్లెట్ గుర్విందర్ సింగ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి ఆదివారం మన్‌కీ బాత్ 134వ కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వందమీటర్ల పరుగులో రికార్డులు సృష్టించిన అథ్లెట్లు గుర్విందర్, అనిమేష్‌తో ఆయన నేరుగా మాట్లాడారు.
కేవలం రెండు రోజుల్లోనే 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయిలో మూడు రికార్డులు సృష్టించామని మోదీ అన్నారు. ఈ అద్భుతమైన ఘనత సాధించిన ఇద్దరు అథ్లెట్లు గుర్విందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు తెలిపారు. మోదీ పర్యటన నేపథ్యంలో 'అనైమంగళం' రాగి శాసనాలను నెదర్లాండ్స్ ప్రభుత్వం భారత్‌కు తిరిగి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇది భారతీయులు గర్వించదగిన విషయమని మోదీ అన్నారు. ఇక, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ కాలువల చిక్కుకుపోయిన డాల్ఫిన్‌ను కొందరు దాదాపు 13 గంటలపాటు శ్రమించి రక్షించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది.



## టీఎంసీ అంతర్గత కుమ్ములాటలే అభిషేక్ బెనర్జీపై దాడికి కారణం: భాజపా

- అభిషేక్ బెనర్జీపై దాడి వెనుక టీఎంసీ అంతర్గత కుమ్ములాటలే కారణమని భాజపా ఆరోపణ.
- అరెస్టైన నిందితులు మాజీ ఎమ్మెల్యే లవ్లీ మొయిత్రా అనుచరులేనని భాజపా వ్యాఖ్య.
- టీఎంసీపైనే ప్రజాగ్రహం వ్యక్తమవుతోందని అగ్నిమిత్ర పాల్ అన్నారు.
- టీఎంసీ హింసాత్మక రాజకీయాలకు పాల్పడిందని భాజపా విమర్శ.
- రాష్ట్ర అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపు.

2లో

## ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి ఖరీఫ్‌కు సాగునీరు విడుదల



రాజమహేంద్రవరం: ఇరిగేషన్‌పై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఖరీఫ్‌కు ఆయన సాగునీరు విడుదల చేశారు. మంత్రి దుర్గేష్‌తో పాటు కూటమి ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. గోదావరికి జలహారతి ఇచ్చి.. మీట నొక్కి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టా కాలువకు నీటి విడుదలతో తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా వికాస పునర్నిర్మాణానికి నడుం బిగించాం: సీఎం రేవంత్

హైదరాబాద్: పాఠశాల విద్యలో తెలంగాణ పనితీరు గణనీయంగా మెరుగుపడిందని కేంద్ర విద్యాశాఖ.. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో పేర్కొనడం తమ ప్రభుత్వ రెండేళ్ల కృషికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధికి తొలి కొలమానం విద్య అని చెప్పారు. విద్య ఒక్కటే పేదరికాన్ని నిర్మూలించి, సమాజాన్ని జాగృతం చేయగలదని తాను బలంగా విశ్వసించినట్లు తెలిపారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని 'ఎక్స్'లో పోస్టు చేశారు.
ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యాశాఖ బాధ్యతలు స్వయంగా తీసుకుని.. రెండేళ్లుగా తెలంగాణ మోడల్ స్కూళ్ల ఏర్పాటు, నూతన ఉపాధ్యాయుల నియామకం, డిజిటల్ విద్యకు ప్రాధాన్యం, ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్ సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, డ్రాపౌట్ల నియంత్రణ వంటి అంశాలపై బలమైన కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు.
పదేళ్లలో జరిగిన విద్య విధ్వంసం నుంచి విద్యా వికాస పునర్నిర్మాణానికి నడుం బిగించామన్నారు. తాజా ఫలితాలతో సంతృప్తి పడట్లేదని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం పూర్తయి.. భవిష్యత్‌లో ఈ పాఠశాలలు దేశ విద్యా వ్యవస్థలో తెలంగాణ స్థానాన్ని నెంబర్ వన్‌గా నిలబెడతాయన్న విశ్వాసం ఉందన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కేంద్ర నివేదికలో పేర్కొన్న ఫలితాలు ప్రేరణ ఇచ్చాయని సీఎం తెలిపారు.



# ఆన్‌మార్క్ పోర్టల్..

## లోపాలు పరిశీలిస్తున్నాం : సీబీఎస్ఈ



ఆన్-స్క్రీన్ మార్కింగ్ మూల్యాంకన ప్రక్రియపై వివాదం నేపథ్యంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఎట్టకేలకు మౌనం వీడింది. ఈ పోర్టల్‌లో వెలుగు చూస్తున్న లోపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. ఈ వ్యవస్థను పటిష్టం చేయడానికి సైబర్ సెక్యూరిటీ నిపుణుల బృందం కొన్ని రోజులుగా పనిచేస్తోందని, ఇప్పటివరకు గుర్తించిన సమస్యలను సరిచేసిందని తెలిపింది. పేజి 2లో ▶

# రైతు డిస్కం..

## 7 గంటలే విద్యుత్ ఇచ్చేలా కుట్ర: హరీశ్‌రావు



2లో

# ట్రాక్టర్ నడిపి..

## పొలం దున్నిన మంత్రి నిమ్మల రామానాయుడు



- మంత్రి నిమ్మల రామానాయుడు స్వగ్రామంలో వ్యవసాయ పనులు చేశారు.
- 7 కి.మీ. సైకిల్ తొక్కి అగర్తిపాలెం చేరుకున్నారు.
- రొయ్యల చెరువును పరిశీలించి మేత వేశారు.
- ట్రాక్టర్ నడిపి పొలం దుక్కిదున్నారు.
- రైతులు వరి నాట్లకు సిద్ధం కావాలని సూచించారు.
- జల సంరక్షణపై ప్రత్యేకంగా పిలుపునిచ్చారు.

పాలకొల్లు మార్కెట్, పాలకొల్లు గ్రామీణం: ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు స్వగ్రామంలో వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం పాలకొల్లు నుంచి ఏడు కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ అగర్తిపాలెనికి చేరుకున్నారు. దారి పొడవునా ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సొంత రొయ్యల చెరువులో మేత వేసి.. రొయ్యల ఎదుగుదలను పరిశీలించారు. అనంతరం తన పొలంలో ట్రాక్టర్‌తో దుక్కిదున్నారు. పేజి 2లో ▶

## రైతు డిస్కం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం: కేటీఆర్



హైదరాబాద్: రైతు డిస్కం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి గతంలో సాగుకు రోజుకు 3 గంటల విద్యుత్ చాలన్నారు. ఇప్పుడు మాటమార్చి రైతు డిస్కం ఏర్పాటు చేస్తామంటున్నారు. రైతు మెడకు ఉరి పెట్టే డిస్కం అది. కంటోన్మెంట్ ఉప ఎన్నిక సమయంలో స్థానికంగా ఆరు వేల ఇళ్లు కట్టిస్తామన్నారు. ఇప్పటి వరకు ఆరు ఇళ్లయినా కట్టించారా? రేవంత్‌రెడ్డి 420 హామీలు అమలు చేసి చూపించాలి. కేసీఆర్ అప్పులు చేసి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారు. రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## రైతు డిస్కం ఏర్పాటు వెనుక కుట్ర ఉంది: కవిత



# సంపాదకీయం

## 'జెన్ జీ'.. చూస్తోంది జాగ్రత్త!

..మా పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్న నినాదానికి కాలం చెల్లింది. యువతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో జెన్ జీ, జెన్ ఆల్ఫా పదాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు.

..స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు అవుతున్నందున స్వాతంత్ర్య పోరాటంలో అప్పటి కాంగ్రెస్ నాయకుల పాత్ర, తెల్ల దొరల పాలనలో ఈ దేశ ప్రజలు అనుభవించిన కష్టాల గురించి నేటి తరానికి అవగాహన లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం ఆషామాషీగా రాలేదని, ఎంతో మంది ప్రాణత్యాగం చేశారనే విషయం కూడా నేటి తరం తెలుసుకోలేకపోతోంది.

..డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్ గాంధీ యువతను ఆకట్టుకోలేక పోతున్నారు. ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించకుండా కాలం చెల్లిన విధానాలు, వివాదాలతోనే ఆ పార్టీ ముందుకు వెళుతోంది.

..మోదీ అధికారంలోకి వచ్చి పన్నెండేళ్లు అవుతోంది. ప్రజల్లో ఆయన పట్ల కూడా కొంత విముఖత ఏర్పడటం మొదలైంది. ప్రతిపక్షం బలంగా లేనప్పుడు ప్రజలే ప్రతిపక్షం బాధ్యత తీసుకుంటారు. బొద్దింకల ఉద్యమమే ఇందుకు నిదర్శనం. అభిజిత్ అనే ఒక దళిత యువకుడు సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీకి ఫాలోవర్ల సంఖ్య భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలను మించిపోయింది.

..ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో ఇప్పుడు జవాబుదారీతనం లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసుకుంటున్నాయి.

..నేపాల్, బంగ్లాదేశ్‌లో ప్రజల్లో తిరుగుబాటుకు ప్రభుత్వాలలో జవాబుదారీతనం లోపించడమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. దురదృష్టవశాత్తు మన దేశంలో కూడా రాజకీయ వ్యవస్థ మీదే కాదు - కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, మీడియా పట్ల కూడా ప్రజల్లో అసంతృప్తి ఉంది. ఈ నేపథ్యంలోనే బొద్దింకల పార్టీ పుట్టుకొచ్చింది.

..అభివృద్ధి మాత్రమే ఓట్లు తెచ్చి పెట్టదు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఫీల్ గుడ్ భావన కల్పించాలి. అది రావాలంటే ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో జవాబుదారీతనాన్ని నెలకొల్పాలి. రాష్ట్రంలో మూడో పార్టీకి చోటు లేదని భావించడానికి లేదు.


జెన్ జీ-- జెన్ ఆల్ఫా! ఇప్పుడు కొత్తగా బొద్దింకలు! ఈ పదాలు వినపడినప్పుడల్లా మన దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఉలిక్కిపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు--ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. ఫలితంగానే జెన్ జీ--బొద్దింకలు వంటి నినాదాలు పుట్టుకొచ్చి సంప్రదాయ రాజకీయ పార్టీలను తుడిచిపెడుతున్నాయి. మా పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్న నినాదానికి కాలం చెల్లింది. యువతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో జెన్ జీ, జెన్ ఆల్ఫా పదాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు. నవతరంతో పార్టీ అనుబంధాన్ని పటిష్ఠం చేసే ప్రయత్నం చేశారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చంద్రబాబు యువత ప్రాధాన్యాన్ని గుర్తించినట్టుంది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా సామాజిక మాధ్యమాలలో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నిన్నటి తరానికి చెందిన ఈ ఇరువురు నాయకులూ రేపటి తరం గురించి ఆలోచించడానికి కారణం లేకపోలేదు. ఈ క్రమంలో ముందుగా కాంగ్రెస్ పార్టీ గురించి తెలుసుకుందాం. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు అవుతున్నందున స్వాతంత్ర్య పోరాటంలో అప్పటి కాంగ్రెస్ నాయకుల పాత్ర, తెల్ల దొరల పాలనలో ఈ దేశ ప్రజలు అనుభవించిన కష్టాల గురించి నేటి తరానికి అవగాహన లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం ఆషామాషీగా రాలేదని, ఎంతో మంది ప్రాణత్యాగం చేశారనే విషయం కూడా నేటి తరం తెలుసుకోలేకపోతోంది. ఫలితంగా ప్రజల్లో జాతీయ భావం మసకబారింది.

ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీ కూడా నేటి తరానికి దూరమైంది. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కూడా మరో ప్రధాన కారణం. నాయకులు అవినీతి రొచ్చులో మునిగితేలడం వల్ల ప్రజలకు కాంగ్రెస్ దూరమైంది. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానాల గురించి ఈ తరానికి పెద్దగా తెలియదు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు కూడా చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోలేదు. అధికారాన్ని బాధ్యతగా కాకుండా సంపాదనకు మార్గంగా భావించడం వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్ల ప్రజలకు ముఖం మొత్తింది. ఫలితంగా నవ తరానికి ఆ పార్టీ దూరమైంది. విచిత్రమేమిటంటే, డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించకుండా కాలం చెల్లిన విధానాలు, వివాదాలతోనే ఆ పార్టీ ముందుకు వెళుతోంది. ఈ కారణంగానే ఉత్తర భారతంలో ఆ పార్టీ తన అస్తిత్వాన్ని దాదాపుగా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు మనం ఎందుకు దూరమయ్యామనే ఆత్మపరిశీలన చేసుకోకుండా... ఐదారు దశాబ్దాల క్రితం కమ్యూనిస్టుల నోటి వెంట వెలువడిన నినాదాలను, వారు అనుసరించిన విధానాలను కాంగ్రెస్ పార్టీ అందిపుచ్చుకుంది. తరం మారినప్పుడల్లా ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలు మారుతుంటాయని గుర్తించలేకపోతోంది.

### చైనాను చూసైనా...

చైనాలో చోటుచేసుకున్న తియాన్మెన్ స్క్వేర్ ఉదంతాన్నే తీసుకుందాం. అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు చేస్తున్న కఠిన ఆంక్షలకు వ్యతిరేకంగా యువత గొంతు వినిపించింది. నిరసనలు ఉద్యమ రూపం సంతరించుకున్నాయి. నాటి ఉద్యమాన్ని అక్కడి ప్రభుత్వం అణచివేసినప్పటికీ... ఆ తర్వాత తన విధానాలను సవరించుకుంది. అంతకు ముందు అమలు చేసిన కఠిన నిబంధనలను సడలించి అనేక వెసులుబాట్లను కల్పించింది. ఇప్పుడు చైనాలో పగటిపూట కమ్యూనిజం, రాత్రి పూట క్యాపిటలిజం అమల్లో ఉంటున్నాయి. సౌకర్యాలు, విలాసాల కోసం పాశ్చాత్య దేశాల వైపు చూసే అవసరం లేకుండా చేశారు. ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం అంతరించిపోయినా చైనాలో మాత్రం వర్ధిల్లుతోంది. గ్లోబలైజేషన్ ప్రభావం ప్రపంచ దేశాలను చుట్టుముడుతున్న వేళ మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సోషలిజం, సెక్యులరిజం వంటి విధానాలను సవరించుకోకుండా పాత విధానాలనే పట్టుకువేలాడింది. ప్రపంచీకరణ ప్రభావం మన దేశంలో గ్రామాలకు కూడా విస్తరించిన వాస్తవాన్ని విస్మరించింది. సెక్యులరిజం కూడా శ్రుతి మించుతోందని ప్రజలు భావిస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించలేదు. ఈ కారణంగానే ప్రధాని మోదీ తిరుగులేని నేతగా ఎదిగారు.

## ఉగ్రవాదులకు సాయంగా భారత్‌లోకి అక్రమంగా టెలికామ్ సంకేతాలు : పాక్ దుశ్చర్య



ఉగ్రవాద పోషణలో పాక్ వంకర బుద్ధి మారడంలేదు. జమ్మూ కశ్మీర్‌లోని ఉగ్ర నెట్‌వర్క్‌ల కోసం అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ నిబంధనల ఉల్లంఘనలకు కూడా పాల్పడుతోంది. ఇందుకోసం సరిహద్దుల వెంట భారత్ వైపు అక్రమంగా సెల్యూలర్ సంకేతాలను పంపిస్తోంది. ఇది ఉగ్రవాదుల రహస్య కమ్యూనికేషన్లకూ ఊపిరిగా ఉపయోగపడుతోందని అధికారులు వెల్లడించారు.

ఇటీవల పాకిస్థాన్ చర్యలు అధికారుల అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ పీర్ పంజాల్ పర్వతశ్రేణుల్లో చొరబాట్లు పెరుగుతున్నాయి. దీనికి తోడు నియంత్రణ రేఖకు అటువైపు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఏర్పాటు చేసిన సెల్ టవర్ల సంకేతాలు కరుడు గట్టిన ఉగ్రవాదులున్న జైళ్లకు చేరుతున్నాయి. కశ్మీర్‌లోని పర్వతశ్రేణులు సహజంగా చాలా వరకు సంకేతాలను అడ్డుకొంటున్నా.. మైదాన ప్రాంతం ఉన్న జమ్మూలో మాత్రం ఈ సంకేతాలు భారత్‌లోకి చొరబడి ఉగ్రనెట్‌వర్క్‌లకు చేరుతున్నాయి.

ముఖ్యంగా కతువా, రాజౌరీ, పూంచ్ జిల్లాలు, జమ్మూలోని కోట్ బల్వాల్ జైలు వంటి ప్రదేశాల వద్ద పాక్ టెలికామ్ సిగ్నల్స్‌ను మన దళాలు గుర్తించాయి. కొన్ని జైళ్లలో ఇప్పటికే జామర్లను ఏర్పాటు చేసినా వీటిని అడ్డుకోవడంలో విఫలం అవుతున్నాయి. అక్రమంగా కారాగారాల్లోకి చేరిన ఫోన్లను ఖైదీలు వినియోగిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 14 జైళ్లు, రెండు కరెక్షన్ హోమ్‌లు ఉన్నాయి.

పాకిస్థాన్ టవర్లు చైనాకు చెందిన సీడీఎంఏ టెక్నాలజీని వినియోగిస్తున్నాయి. వీటిల్లో అత్యున్నత స్థాయి ఎన్‌క్రిప్షన్ సాధ్యమవుతుంది. ఇది ఉగ్రవాదులు వాడే వైఎస్ఎంఎస్‌కు ఉపయోగపడుతుంది. సీడీఎంఏ పలు సిగ్నల్స్‌ను ఏకకాలంలో అనుమతిస్తుంది. దీంతో భద్రతా ఏజెన్సీల ఎలక్ట్రానిక్ మానిటరింగ్ సమస్యాత్మకంగా మారుతుంది. దీంతో ఉగ్రవాదులు వైఎస్ఎంఎస్ టెక్నాలజీని విరివిగా వాడుతున్నారు. దీంతో పాక్ పంపే సిగ్నల్స్‌తో పీవోకేలోని హ్యాండ్లర్లు, చొరబాటుదారులు, వారికి ఆశ్రయం ఇచ్చే వారితో నిరంతరం టచ్‌లో ఉంటున్నారు. ఈ అక్రమ విధానాలతో పాకిస్థాన్ ఐరాస అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ రాజ్యాంగంలోని 45 ఆర్టికల్‌ను ఉల్లంఘిస్తోందని అధికారులు వెల్లడించారు. ఈ ఆర్టికల్ ప్రకారం ఒప్పందంపై సంతకాలు చేసిన మొత్తం 193 దేశాలు తమ భూభాగం నుంచి అధిక, రోగ్, తప్పుడు, తప్పుదోవ పట్టించే సంకేతాలు పక్కదేశాల్లోకి వెళ్లకుండా సహకరించుకోవాలి.

## సాయుధ దళాల వ్యవస్థీకృత సంస్కరణలపైనే దృష్టి: కొత్త సీడీఎస్ రాజా సుబ్రమణి



భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా జనరల్ రాజా సుబ్రమణి నేడు బాధ్యతలు స్వీకరించారు. మాజీ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ ఆయనకు బాధ్యతలను అప్పగించారు. దీంతో మిలటరీ థియేటరైజేషన్ బాధ్యతలను ఇక నుంచి సుబ్రమణి పర్యవేక్షించనున్నారు. వీటి ద్వారానే భారత త్రివిధ దళాల్లో సమన్వయం పెరుగుతుందని అంచనావేస్తున్నారు.

జనరల్ రాజా సుబ్రమణి చైనా, పాకిస్థాన్ అంశాల్లో నిపుణుడిగా సైనిక వర్గాల్లో పేరుంది. ఆయన నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్‌కు మిలిటరీ అడ్వైజర్‌గా కూడా పనిచేశారు. వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. తాజా బాధ్యతల్లో ఆయన ఇంటిగ్రేటెడ్ మిలిటరీ కమాండ్స్ ఏర్పాటుతో.. థియేటరైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. మరోవైపు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీ కాలం శనివారంతో ముగిసింది.

సీడీఎస్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనరల్ రాజా సుబ్రమణి మీడియాతో మాట్లాడారు. "దేశ సార్వభౌమత్వం, జాతీయ ప్రయోజనాలు కాపాడటానికి సైనిక దళాలు పూర్తిగా కట్టుబడి ఉన్నాయన్నారు. దళాలు దేశ సేవ కోసం పూర్తి అంకితభావంతో పనిచేస్తాయని తాను హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

నేవీ చీఫ్‌గా అడ్మిరల్ స్వామినాథన్ బాధ్యతల స్వీకరణ

నేవీ చీఫ్‌గా అడ్మిరల్ స్వామినాథన్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్న డీకే త్రిపాఠీ పదవీకాలం శనివారంతో ముగిసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు స్వామినాథన్ వెస్ట్రన్ నేవల్ కమాండ్‌కు ఫ్లాగ్ ఆఫీసర్ కమాండ్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు పూర్తిగా కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా కొత్త నేవీ చీఫ్ వెల్లడించారు.

## గాజియాబాద్‌లో సంచలనం.. మిత్రుడిని హత్య చేసిన యువకుడి ఎన్‌కౌంటర్..!

గాజియాబాద్‌లో ఉద్రిక్తతలకు కారణమైన ఓ హత్య కేసులో నిందితుడు శనివారం అర్ధరాత్రి పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయాడు. కొన్నాళ్ల క్రితం సూర్యప్రతాప్ చౌహాన్ (17) అనే యువకుడిని అతడి మిత్రుడు అసద్ మరికొందరితో కలిసి కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ దాడి అనంతరం అతడు పరారయ్యాడు. దీంతో పోలీసులు అతడిపై రూ.50,000 రివార్డ్ ప్రకటించారు.

శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత నిందితుడు అసద్ ఓ మిత్రుడి వద్ద డబ్బులు తీసుకోవడానికి ఖోడా అనే ప్రదేశానికి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. అతడు నగరం నుంచి పారిపోవాలని ప్లాన్ చేసినట్లు గుర్తించారు. నిందితుడి కోసం పోలీసులు ఇందిరాపురంలో వలపన్నారు. బైక్‌పై అసద్ రాగానే లొంగిపోవాలని పోలీసులు హెచ్చరించారు. అయినా.. అతడు లెక్కచేయకుండా పోలీసులపైకి కాల్పులు జరపడంతో.. వారు ఎదురు కాల్పులు మొదలుపెట్టారు. తూటా అసద్‌కు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనా స్థలం నుంచి ఓ నాటు తుపాకీ, బైక్ స్వాధీనం చేసుకొన్నారు. అసద్ మిత్రుడు అక్కడి నుంచి తప్పించుకోవడంతో అతడి కోసం గాలింపు చేపట్టారు.

**పాతగొడవ నేపథ్యంలో..**

అసద్, సూర్య మధ్య కొన్ని నెలల క్రితం ఓ విషయంపై గొడవ జరిగింది. దీనిని మనసులో పెట్టుకొన్న అసద్ బక్రీద్ రోజున సూర్యను ఇంటికి ఆహ్వానించాడు. అతడు వచ్చాక.. కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటన గాజియాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.

# అవి భారతీయులకు గర్వకారణం..

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ ఈ సంఘటనను కూడా మన్‌కీ బాత్‌లో మాట్లాడారు. గంటలపాటు శ్రమించి డాల్ఫిన్‌ను కాపాడినవారిని అభినందించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్రం ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన డాల్ఫిన్ అంబుల్స్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కేరళలోని ఆలువా ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోదీ ప్రశంసించారు. ఈ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఎండలో జాగ్రత్త..

ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మోదీ పలు సూచనలు చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎండల నుంచి రక్షణ కోసం వాడే పానీయాలు మామిడి పండ్లు, మజ్జిగ, షర్బత్, బేల్‌పనా గురించి ప్రస్తావించారు.

## టీఎంసీ అంతర్గత కుమ్ములాటలే అభిషేక్ బెనర్జీపై దాడికి కారణం: భాజపా

మొదటిపేజీ తరువాయి

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై దాడికి వారి పార్టీలోని అంతర్గత కుమ్ములాటలే కారణమని భాజపా పేర్కొంది. ఈ మేరకు భాజపా నేత ప్రదీప్ భండారీ పలు ఆరోపణలు చేస్తూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. "అభిషేక్ బెనర్జీపై దాడికి టీఎంసీ అంతర్గత వర్గాలే కారణమా..? అరెస్ట్ అయిన ఆరుగురు నిందితులు మాజీ ఎమ్మెల్యే లవ్లీ మొయిత్రాకు సన్నిహిత సహాయకులే. టీఎంసీ శ్రేణులే అభిషేక్‌కు వ్యతిరేకమయ్యాయా? భాయ్‌పో (బెంగాల్‌లో మేనల్లుడు)పై ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో ఊహించుకోండి" అని పేర్కొన్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ మంత్రి అగ్నిమిత్ర పాల్ కూడా టీఎంసీ ఆరోపణలను తోసిపుచ్చారు. టీఎంసీపై ఉన్న ప్రజాగ్రహానికి ఈ ఘటన అద్దంపడుతోందన్నారు. "ఈ రోజుల్లో మనం నిజమైన ప్రజాగ్రహం చూస్తున్నాం. కొన్నేళ్లుగా మమతా, అభిషేక్, టీఎంసీ హింసాత్మక రాజకీయాలకు పాల్పడ్డారు. ఇప్పుడు కూడా వారు అటువంటి వాటికి యత్నిస్తే మాత్రం చూస్తూ ఊరుకోము" అని హెచ్చరించారు. హంతకులు ఎవరో ప్రజలు చెబుతున్నారని అగ్నిమిత్ర పాల్ వ్యాఖ్యానించారు. అభయా ఎలా చనిపోయింది..? మహిళలు గత 15 ఏళ్లుగా హింసను ఎలా అనుభవించారు? కమ్దునీ, పార్క్ స్ట్రీట్‌లలో వందల మంది మా పార్టీ కార్యకర్తలను హత్య చేసి చెట్లకు వేలాడదీసింది చూడాలి. అభివృద్ధి లక్ష్యంతోనే కొత్త ప్రభుత్వం వచ్చింది. రాష్ట్ర ప్రగతి కోసం కలిసి జట్టులా పనిచేద్దాం" అని పేర్కొన్నారు.

# ఆన్‌మార్క్ పోర్టల్..

### లోపాలు పరిశీలిస్తున్నాం : సీబీఎస్‌ఈ

మొదటిపేజీ తరువాయి

"ఆన్‌మార్క్ పోర్టల్‌లో వెలుగు చూస్తోన్న లోపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. ఈ వ్యవస్థలను పటిష్ఠం చేయడానికి గత కొన్ని రోజులుగా ఐఐటీలు, వివిధ ప్రభుత్వ విభాగాలతో కూడిన సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రయత్నిస్తున్నారు. వ్యవస్థను మరింత సురక్షితంగా మార్చేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే గుర్తించిన లోపాలను సరిచేశారు. ఇంకా ఏమైనా లోపాలు ఉన్నాయా? అనేది పరిశీలిస్తూ కట్టడి చేసే పనిలో ఉన్నారు. ఈ వ్యవహారంలో అప్రమత్తంగా ఉంటూ లోపాలను ఎత్తిచూపుతున్న పౌరులు, ఎథికల్ హ్యాకర్లందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వారిలో కొందరిని సంప్రదించాం. మరేదైనా సమాచారం ఉంటే సైబర్ భద్రతా విభాగాన్ని సంప్రదించవచ్చు" అని ఎక్స్ వేదికగా సీబీఎస్‌ఈ సూచించింది.

# ఎన్నిసార్లు దొరికిపోయినా..

### కుట్ర రాజకీయాలు మానరా?: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఆదివారం సెలవు రోజున కొద్దిపాటి సమయం దొరకడంతో తనకు ఇష్టమైన వ్యవసాయ పనుల్లో పాల్గొన్నట్లు మంత్రి నిమ్మల చెప్పారు. సొంత వ్యవసాయ పనుల్లో కార్మికులతో కలిసి పనిచేయడం ఎంతో సంతృప్తిగా ఉంటుందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం గోదావరి డెల్టాకు సాగు నీరు విడుదల చేశామని చెప్పారు. రైతులందరూ ముందస్తుగా వరి నాట్లు వేసేందుకు సిద్ధం కావాలని సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో సాగు నీటిని సక్రమంగా వినియోగించుకుంటూ జల సంరక్షణ చేపట్టాలని పిలుపునిచ్చారు.

# రైతు డిస్కం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రైతు డిస్కం.. అన్నదాతల పాలిట శాపంగా మారనుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ డిస్కం వల్ల తాగునీటి ప్రాజెక్టులకు కూడా కరెంట్ కోతలు వస్తాయని చెప్పారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు.

"ప్రస్తుతం రైతులకు రోజుకు 13 గంటలకు మించి కరెంట్ ఇవ్వట్లేదు. రైతు డిస్కం ఏర్పాటుతో 7-8 గంటలే ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారు. గుజరాత్‌లో రైతులకు 7 గంటలే విద్యుత్ ఇస్తున్నారు. బడే భాయి మోదీ విధానాలనే అమలు చేసేందుకు ఛోటా భాయి యత్నిస్తున్నారు. రైతు డిస్కంలో సౌర విద్యుత్ మాత్రమే ఇస్తామని జీవోలో పేర్కొన్నారు. ఆ విద్యుత్‌తో ఎత్తిపోతల ప్రాజెక్టుల మోటార్లు ఎలా నడుస్తాయి?"అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# రైతు డిస్కం ఏర్పాటు వెనుక కుట్ర ఉంది: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మీటర్లు బిగించబోమన్న సీఎం.. ఆ విషయాన్ని మీడియా చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటీకరించే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఈ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త సోలార్ జీవో.. బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తోందని ధ్వజమెత్తారు.

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటన దారుణమన్నారు. సీఎం, ఖమ్మం జిల్లా మంత్రులు బాధ్యత వహించి ఆ చిన్నారి పేరిట రూ.25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. దసరా నాటికి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును ప్రతిపాదించకపోతే పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు.

# వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయంపై కార్మిక లోకం హర్షం

**- 203 మంది మున్సిపల్ కార్మికులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం**

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజులకు మున్సిపల్ కార్మికుల కృతజ్ఞతలు.. జీవితాంతం రుణపడి ఉంటామని భావోద్వేగం**

వేములవాడ/ప్రజాదివాస్ మే 31

ముప్పై ఏళ్ల శ్రమకు దక్కిన సామాజిక భద్రత: వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ ప్రత్యేక ధన్యవాదాలు వేములవాడను మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం.. భరోసానిచ్చిన పాలకవర్గానికి మరింత బాధ్యతగా పనిచేస్తామని మాట ఇచ్చిన కార్మికులు వేములవాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల జీవితాల్లో మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం సరికొత్త వెలుగులు నింపింది. శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో 203 మంది మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ కార్డులతో పాటు రూ. 5 లక్షల ప్రమాద బీమా కల్పించేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కార్మికుల చిరకాల డిమాండ్‌ను పరిష్కరిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ఆదివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఘనంగా కృతజ్ఞతా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్, కోఆప్షన్ సభ్యులు మరియు అన్ని పార్టీల కౌన్సిలర్లకు యూనియన్ నాయకులు, కార్మికులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ మాట్లాడుతూ, నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సామాజిక భద్రతను గుర్తించి, కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ప్రమాద బీమా తీర్మానం ఆమోదించడం అభినందనీయమన్నారు. కార్మికుల ఆవేదనను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకున్న స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజులకు కార్మిక లోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. గత ముప్పై ఏళ్లుగా ఎంతో మంది నాయకులను చూసినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తమ శ్రమకు అసలైన గుర్తింపు, భద్రత లభించాయని కార్మికులు భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్మికులు భావోద్వేగంతో మాట్లాడుతూ, నిత్యం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే లేచి వేములవాడ పట్టణాన్ని, రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాలను తమ సొంత ఇల్లుగా భావించి శుభ్రం చేస్తున్నామని గుర్తుచేసుకున్నారు. మురికి కాలువల్లో చేతులు పెట్టి పనిచేసే తమకు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గానీ, అనారోగ్యం పాలైనప్పుడు గానీ కుటుంబాల పరిస్థితి ఏంటనే ఆందోళన నిత్యం వెంటాడేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కౌన్సిల్ ఏర్పాటు చేసిన రూ. 5 లక్షల



ప్రమాద బీమా కేవలం కాగితం ముక్క కాదని, తమ పేద ఇళ్లల్లో వెలిగిన దీపమని కొనియాడారు. భవిష్యత్తులో తమకు ఏ ప్రమాదం జరిగినా తమ పిల్లలు అనాథలు కాకుండా, కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడే పెద్ద దిక్కును పాలకవర్గం ఏర్పాటు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఒంట్లో ప్రాణం ఉన్నంత వరకు వేములవాడ పట్టణాన్ని మరింత అద్భుతంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ కృతజ్ఞతా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్, నాయకులు ముంజ రమేష్, బొట్టు శ్రీనివాసు, సావనపల్లి శ్రీనివాసు, పందుల మల్లేశం, డ్రైవర్ల యూనియన్ నాయకులు ముప్పిడి తిరుపతి, ఎడ్ల బాలు, బొడ్డు శ్రీనివాసు, చింతల అనిల్, మహిళా నాయకురాళ్లు గాజుల వజ్రమ్మ, పుప్పాల మమత, పెంట గట్టవ్వ, వావిలాల రాధ, తోట శంకరవ్వ, వావిలాల లక్ష్మితో పాటు వందలాది మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- వెడల్పు పనులు పరిశీలించిన విప్**

వేములవాడ/ప్రజాదివాస్ మే 31

వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా వేములవాడ పట్టణ అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రులు, దేవదాయ శాఖ జిల్లా మంత్రుల సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాజన్న ఆలయంలో సుమారు రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆలయం ముందు నుంచి బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. నిర్వాసితులు, దుకాణదారులు, పట్టణ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ పనులు ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. ఈ రోడ్డుకు సంబంధించి సుమారు రూ.6.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయనీ, కాంట్రాక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేసి అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరితగతిన తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో బ్యూటిఫికేషన్ పనుల కోసం రూ.2.60 కోట్లతో చర్యలు తీసుకున్నామని, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వనమహోత్సవం సందర్భంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే అన్నదాన సత్రం పనులు రూ.35 కోట్లతో కొనసాగుతున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీమేశ్వర ఆలయాన్ని రూ.6 కోట్లతో ఆధునికరించినట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్తయ్యే వరకు భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద కూడా పనులు వేగంగా జరుగుతున్నాయని, అక్కడి నిర్వాసితులకు సెటర్లు ఏర్పాటు చేసే



పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. వేములవాడను ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ సౌందర్యీకరణ, మౌలిక వసతుల పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొండా శేఖర్, అన్నారపు శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ , తోటరాజు, నాయకులు కూరగాయల కొమురయ్య, సాగరం వెంకటస్వామి, సిరిగిరి శ్రీకాంత్, నాగరాజు ,తోట లహరి, పులి రాంబాబు, అనిల్, నాగుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ ఆలయ పంపు ఆపరేటర్ కనకస్వామి పదవీ విరమణ

**- భీమేశ్వర సదన్ హాల్లో ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు**

వేములవాడ/ప్రజాదివాస్ మే 31

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పంపు ఆపరేటర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన పారిపెల్లి కనకస్వామి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆలయ భీమేశ్వర సదన్ హాల్లో ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన కనకస్వామిని ఆలయ అధికారులు, ఉద్యోగులు, టి.ఎన్.జి.ఓస్ స్పెషల్ యూనిట్ మినిస్టీరియల్, 4వ తరగతి సిబ్బంది యూనియన్ ప్రతినిధులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు. ఆలయం తరఫున స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు కనకస్వామికి వేద ఆశీర్వచనం అందించి, ఆయురారోగ్యాలతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. సమావేశంలో పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ... కనకస్వామి తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వహించారని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కనకస్వామి ఆలయ సేవలో



అంకితభావంతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి వంశీమోహన్ మాట్లాడుతూ.. ఆయన అందించిన సేవలు తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, యూనియన్ నాయకులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, వేద పండితులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎల్లమ్మ సమీపంలో వడ్ల లోడుతో ఉన్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా...

కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ మే 31



మామిడిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ అని స్థానికుల నుండి సమాచారం అందుతుంది...వడ్ల కొనుగోలు కేంద్రం నుండి వడ్లు లోడ్ చేసుకొని మిల్లులో అన్లోడింగ్ కు వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా కొట్టినట్టు సమాచారం... పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..

# కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందన**




వేములవాడ ప్రజాదివాస్ మే 31

కరీంనగర్ పట్టణంలో శనివారం సాయంత్రం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బ్లాక్ బెల్ట్ కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం నిర్వహించారు. ఈ టెస్ట్ లో వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 6వ తరగతి విద్యార్థిని గాజుల వివేక అత్యున్నత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ తెలిపారు. కరాటే పోటీల సందర్భంగా అతి చిన్న వయసులోనే బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థినినీ కరెస్పాండెంట్ అభినందించారు. బ్లాక్ బెల్ట్ సాధించేందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తో పాటు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం శ్రీ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని సూచించారు.

# ఉద్యోగ రిత్య బదిలీ అయిన ముస్తాబాద్ ప్రజల ఆదరణ మరచిపోను ఎస్సై గణేష్



ముస్తాబాద్ /మే 31 ప్రజా దివాస్

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు రెండు సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నాను ఈ కాలంలో నాకు కుటుంబ సభ్యుల్లా ఆదరించి, ప్రతి సందర్భంలో సహకారం అందించిన ముస్తాబాద్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ప్రస్తుతం నాకు బదిలీ జరిగిన సందర్భంగా,ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేసి ప్రోత్సహించిన సీఐ డీఎస్పీ ఎస్పీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,గ్రామ పెద్దలు,మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది మరియు ముస్తాబాద్ ప్రజలు అందించిన ప్రేమ,గౌరవం, సహకారం నా జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకంగా నిలిచిపోతాయి. ఎప్పటికైనా మీ ఆదరభిమానాలు నాపై ఉంటాయని ఆశిస్తూ ముస్తాబాద్ ఎస్సై గణేష్

# కాళేశ్వరం 9వ ప్యాకేజ్ పనులను పరిశీలించిన బిజెపి నాయకులు

**– బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ ఆధ్వర్యంలో**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలో కాళేశ్వరం 9వ ప్యాకేజీ బట్టల చెరువు పనులను పరిశీలించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ
కాళేశ్వరం 11వ ప్యాకేజీ పనులు పూర్తిచేసుకుని మధ్య మానేరు నుండి మల్లన్న సాగర్ కు నీటిని తరలిస్తా ఉంటే సిరిసిల్ల నియోజకవర్గ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కేటి రామారావు గారి అసమర్థత వల్ల కాళేశ్వరం 9వ ప్యాకేజీ పనులు అర్థాంతరంగా పనులు నిలిచిపోయాయి అన్నారు. కెసిఆర్ గారు నదులకు నడక నేర్పిన నాయకుడు అయితే మరి ఎమ్మెల్యే కేటీ రామారావు గారు మీరు దేనికి నడక నేర్పారో తెలుపాలని అని ప్రశ్నించారు. ఇప్పటివరకు కాళేశ్వరం 9వ ప్యాకేజ్ పనులకు వెయ్యి కోట్లకు పైన ఖర్చు అయినా ఏ ఒక్కనాడు కూడా రివ్యూ నిర్వహించని అసమర్థపు ఎమ్మెల్యే అన్నారు. కేటి రామారావు గారికి రైతులు పైన, ప్రజలు పైన ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి అని కేటి రామారావు గారు సిరిసిల్ల ఎమ్మెల్యే నీ అని మరిచి రాష్ట్రం మీద పడి కారు కూతలు కూస్తూ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. కాళేశ్వరం తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తి చెయ్యలేని వ్యక్తి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరియు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు వచ్చి తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తామని మాట ఇచ్చి ప్రజల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పాలైన ప్రభుత్వం, బాధ్యతను గాలికి వదిలేసి పనులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు . ఇప్పటివరకు తట్టెడు మట్టిని తీయక పోవడం కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేసి ప్రజలకు తాగు , సాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ తిరుపతి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ చారి దేవా గౌడ్ బాలయ్య పూల్యా నాయక్ స్వామి దేవేందర్ నాయక్ సత్యం నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల కక్కుర్తి... ఇతర స్కూళ్లపై తప్పుడు ప్రచారాలు ...

ప్రజా దివాస్

అడ్మిషన్ల కోసం ఇతర పాఠశాలలపై తప్పుడు ప్రచారం చేయడం, తమ స్కూల్లో సీట్లు నింపుకోవడానికి అనుసరిస్తున్న ఈ అనైతిక విధానాలు విద్యావ్యవస్థకే మచ్చగా మారుతున్నాయి. కొన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు తమ అడ్మిషన్ల లక్ష్యాన్ని చేరుకోవడం కోసం దిగజారి సోషల్ మీడియా, మరియు ఇతర మార్గాల ద్వారా ప్రత్యర్థి పాఠశాలలపై దారుణంగా దుష్ప్రచారాలు చేస్తుంటాయి. ఈ తప్పుడు ప్రచారాలు ఎలా జరుగుతాయి? సోషల్ మీడియా దుర్వినియోగం: ప్రత్యర్థి స్కూళ్లపై ఫేస్బుక్, వాట్సాప్ లలో ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా తప్పుడు సమాచారం లేదా వందల బ్రాంచీల్లో ఎక్కడో వచ్చిన వాటిని ఇక్కడ మార్ఫింగ్ చేసిన ఫోటోలను పోస్ట్ చేయడం.కమిషన్ల ఆశ: కొన్ని ప్రాంతాలలో పాఠశాల నిర్వాహకులు కొంతమంది తమ టీచర్లను, వ్యక్తులను లేదా ఏజెంట్లను నియమించి, వారికి కమిషన్ల ఆశ చూపి పక్క స్కూళ్ల పేరెంట్స్‌కు తప్పుడు మాటలు చెప్పించి వారి స్కూళ్లలో చేర్చుకునేలా చేయడం.వదంతులు సృష్టించడం: కొంతమంది పాఠశాలల నిర్వాహకులు తమ వ్యక్తిత్వాన్ని మరియు కుటుంబాలను తాకట్టు పెట్టి అడ్మిషన్ల కొరకు ఇంటింటికి తిరిగి చేసే ప్రచారం లో భాగంగా తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించి, "ఆ స్కూల్‌లో ఫ్యాకల్టీ బాలేరు, త్వరలో మూతపడుతోంది, స్కూలును అమ్మేశారు, చాలామంది మా స్కూల్లోనే జాయిన్ అయ్యారు.." అంటూ తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టించడం.పాఠశాలలు ఏం చేయవచ్చు? లీగల్ నోటీసు: ఈ ప్రచారం వల్ల మీ పాఠశాల ప్రతిష్టకు మరియు అడ్మిషన్లకు నష్టం వాటిల్లితే, బాధ్యులైన స్కూల్ యాజమాన్యంపై పరువు నష్టం దావా వేయవచ్చు.కౌంటర్ క్యాంపెయిన్: మీ స్కూల్ సాధించిన విజయాలు, విద్యార్థుల ప్రతిభ, మరియు మౌలిక వసతులను హైలైట్ చేస్తూ పాజిటివ్ ప్రచారం చేసుకోవడం ద్వారా ఈ వదంతులను తిప్పికొట్టవచ్చు.తల్లిదండ్రులకు ఈ సమస్యకు ఏకైక పరిష్కార మార్గం: (స్కూల్ విజిట్): వదంతుల నేపథ్యంలో "స్కూల్ మూతపడుతుంది... మూసేశారు... అమ్మేశారు..." అని చెప్పే వారిది నోరా? తాటి మట్టా? లేక అది మరుగు దొడ్డా? అనేది వారి విజ్ఞతకే వదిలేయాలి. ఇలాంటి సమయంలో కేవలం వారు చెప్పే మాటలు పేరెంట్స్ గుడ్డిగా నమ్మకుండా, నేరుగా ఆయా స్కూళ్లను సందర్శించి నిజంగానే ఆ స్కూల్ మూత పడిందా? నిజమా కాదా? స్వయంగా పరిశీలించడం ఉత్తమం.

ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోండి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి జగ్గు మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ చిత్రపటం పై చెప్పులతో కొట్టిన జనసైనికులు



**– తెలంగాణలో జనసేన పార్టీ బలపడుతున్నది కాబట్టే పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తున్నారు.**

**– ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నట్టు నటించి తొత్తులతో పవన్ కళ్యాణ్ పై దూషణలు చేయించడం సిగ్గుచేటు.**

**– తెలంగాణ ద్రోహులందరు ఒక్కటైనా పవన్ కళ్యాణ్ ను ఏమీ చేయలేరు.**

**– జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటు విమర్శలు.**

ప్రజా దివాస్

తెలంగాణలో జనసేన పార్టీ రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరిగి బలపడుతున్నది కాబట్టే ఓర్చుకోలేని ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు ఆయన తొత్తులు కొంతమంది లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లలందరు ఒక్కటై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.
ఆదివారం రోజున తెలంగాణ చౌక్ లో కళ్యాణ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బేతి మహేందర్ రెడ్డి, కందుల రాజీ రెడ్డి లు, జనసైనికులు ప్రొఫెసర్ నాగేశ్వర్ చిత్ర పటం పై చెప్పులతో కొట్టి చిత్రపటాన్ని తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకున్నట్టు నటించి ఆయన తొత్తులైన అర్బన్ నక్సలైట్లు, లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని ఉద్యమ ద్రోహులు, సనాతన హైందవ ధర్మ వ్యతిరేకులందరు ప్రణాళిక ప్రకారం పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేయడం, వ్యక్తిగత దూషణలు చేయడం లాంటివి చేస్తున్నారని వాటన్నింటిని తిప్పికొట్టడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఇలాంటి లెఫ్ట్ భావజాలం గల వ్యక్తులను జనసైనికులు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ఆయనను ఏమీ చేయలేరని, తెలంగాణలో జనసేన పార్టీ పటిష్టత కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, తెలంగాణ ప్రజల మనసులో ఉన్న భావాలనే పార్టీ ఎజెండాగా పార్టీ దూసుకుపోతుందని, అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుందనే విషయాన్ని జీర్ణించుకొలేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు



చేస్తున్నారని, వీటన్నింటిని తిప్పి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ కందుల రాజీ రెడ్డి, వొద్నల రాజు, కాసా రాజు, పొన్నాల తిరుపతి, కళ్యాణ్ సేన కరీంనగర్ సభ్యులు సామ చరణ్ రెడ్డి, గూడూరి రామ్, యశ్వంత్రావ్, నాయిని రవి వర్మ, రాకేష్, మల్లయ్య, శ్రీనివాస్ రావు, కళ్ళేపెల్లి,సాత్విక్, హర్ష, శ్రీనివాస్, శివాజీ, సురేష్, ప్రవీణ్, శ్రీధర్, అభిషేక్, హరీష్, సృజన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ తరుపున ఒక కోటి రూపాయల క్లేమ్ సెటిల్మెంట్




ప్రజా దివాస్

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 2018 వ సంవత్సరంలో హైదరాబాద్ కు చెందిన ఎస్. సత్యనారాయణ అనే కస్టమర్ ఒక కోటి రూపాయల టర్మ్ పాలసీ సంవత్సరంకు =ం. 48,500/- చెల్లించి తీసుకున్నారు. కానీ మార్చ్ 2026 వ సంవత్సరంలో కస్టమర్ హఠాత్ మరణం చెందడం వలన వారి కుటుంబానికి టాటా ఏఐఏ కంపెనీ తరఫున సికింద్రాబాద్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ కె. పరమేశ్వర్ రెడ్డి ఒక కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ రూపాయలు వారి పిల్లల చదువుకు ఎంతగానో దోహదపడతాయని మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ పార్ట్నర్ చింతపల్లి శ్రీనివాసులు , చీఫ్ బిజినెస్ అసోసియేట్ బర్రె అమరేందర్ రెడ్డి(సిద్దిపేట) మరియు అడ్వైసర్లు ,లీడర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు అదేవిధంగా టర్మ్ పాలసీ ప్రాముఖ్యతను వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం అఖిలపక్ష భేటిని స్వాగతిస్తున్నాం

**తెలంగాణ ఉద్యమకారులు సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం.**

ప్రజా దివాస్



కొమురవెల్లి : తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు జూన్ 4న అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారులు సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం సంతోషం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో ఎంతో మంది త్యాగాలు చేశారని తెలంగాణ కోసం క్షేత్రస్థాయిలో పాల్గొన్న వారిని పారదర్శకంగా గుర్తించి అర్హులైన జాబితా తయారు చేయాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కే కేశవరావు కమిటీని స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడి జైలు శిక్షలు అనుభవించిన వారిని వేలాదిమంది విద్యార్థులు,మేధావులు యువకులు,నిరుద్యోగులు, కార్మికులు,కర్షకులు కవులు కళాకారులు మహిళలు ఇలా ఎందరో త్యాగాలు వెలకట్టలేనివని గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ఉద్యమకారులను గుర్తించాలని అమరవీరుల కుటుంబాలను గౌరవంగా గుర్తింపు ఇవ్వాలని నిజమైన ఉద్యమకారులను పారదర్శకంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట

ప్రజా దివాస్



చేర్యాల మండల నాగపురి గ్రామంలో గ్రామ సర్పంచ్ బి.సంతోషి ఆధ్వర్యం లో అంగన్వాడీ బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3 నుండి 5 సంవత్సరాల వయసు చిన్నారుల ను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించి అక్కడి స్వేచ్ఛ వాతావరణం లో ఆట, పాట లతో అమ్మ ని మరిపించే చక్కనైన తెలుగు, ఇంగ్లీష్ బోధన జరుగుతుంది, అంతే కాకుండా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది. శారీరక, మానసిక, సామాజిక, సృజనాత్మక ,మేధోపరమైన అభివృద్ధి కి అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు అనేకమైన కార్యకలాపాలు నేర్పిస్తూ ప్రైవేట్ పాఠశాలలకి దీటుగా అంగన్వాడీ కేంద్రాలని నడిపిస్తున్నారు. కనుక 3 సంవత్సరాలు పైబడిన పిల్లల్ని అంగన్వాడి లోనే చేర్పించాలి అని సర్పంచ్ సంతోషి , సూపర్వైజర్ పావని ,గ్రామ కార్యదర్శి రాజు , ఉప సర్పంచ్ సందీప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వి.రాధ ,జ్యోతి, మంజుల, కనకమ్మ, వెంకటలక్ష్మి, మరియు ఆశ హెల్పర్స్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన సురభి తిరుపతిరావు.

ప్రజా దివాస్



సిద్దిపేట పట్టణం భారత్ నగర్ లో నివసిస్తున్న సురభి తిరుపతి రావు శనివారం అనారోగ్యంతో మరణించారు. తన ఇద్దరు కుమారులు సురభి ప్రసాద్ రావు,ప్రవీణ్ లు కన్నీటి పర్యంతమై పుట్టెడు దుఃఖంలో తండ్రిని కోల్పోయిన బాధను దిగమింగుకోలేకపోయారు. తిరుపతిరావు శనివారం రాత్రి మరణించగా పార్థివదేహాన్ని ఆదివారం ప్రసాద్ రావు,ప్రవీణులు తండ్రి తిరుపతిరావు అంత్యక్రియలను సాంప్రదాయం పద్ధతిలో నిర్వహించారు.

# తైక్వాండో బ్లాక్ బెల్టర్స్ కి సౌత్ కొరియన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

**- మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహణ**





ప్రజా దివాస్

మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కోరుట్ల ఆధ్వర్యంలో ఆదివారం (మే 31, 2026) ప్రకాశం రోడ్డులోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో సుమారు 80 మంది తైక్వాండో ప్లేయర్స్‌కు కలర్ బెల్ట్ అప్‌గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి. సంతోష్ కుమార్ మాస్టర్ ముఖ్య పరీక్షాధికారిగా (చీఫ్ ఎక్సామినర్) హాజరై విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు కలర్ బెల్ట్‌లు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కథలాపూర్ మండల ఎంఈఓ లోకిని శ్రీనివాస్,రాష్ట్ర ట్రెజరర్ జి. సంతోష్ కుమార్‌తో కలిసి బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు సౌత్ కొరియా నుండి వచ్చిన అంతర్జాతీయ సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు కోల గంగారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడాకారుల ఆరోగ్యం, క్రమశిక్షణ మరియు వ్యక్తిత్వ వికాసంలో తైక్వాండో పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ తైక్వాండో క్లబ్ అధినేత, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, తైక్వాండో గ్రాడ్యుయేట్ (టిఎఫ్ఐ), జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నావనంది రమేష్ మాట్లాడుతూ, కోరుట్ల పట్టణంలో గత 12 సంవత్సరాలుగా మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 5,000 మంది విద్యార్థులకు తైక్వాండో శిక్షణ అందించామని, ప్రస్తుతం కూడా ప్రతిరోజూ 50 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. తైక్వాండోలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బ్లాక్ బెల్ట్ స్థాయికి తీసుకెళ్లి, ప్రపంచవ్యాప్తంగా అత్యంత గౌరవప్రదమైన తైక్వాండో మదర్‌ల్యాండ్ సౌత్ కొరియా సర్టిఫికెట్లను అందించడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా 14 మంది బ్లాక్ బెల్ట్ విద్యార్థులకు సౌత్ కొరియన్ సర్టిఫికెట్లు అందించడం విశేషమని, భవిష్యత్తులో మరింత కఠినమైన మరియు నాణ్యమైన శిక్షణ ద్వారా ఇంకా ఎక్కువ మంది విద్యార్థులను బ్లాక్ బెల్ట్ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శ్రీనివాస్, రాహుల్, అమిత్య, నావనంది జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.
15

# లింగన్నపేట బ్రిడ్జి నిర్మాణం పనులు త్వర త్వరగా చేపట్టాలి

**- అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్**



ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బండ రమేష్ కోరారు ఆదివారం ఆయన నిర్మాణం సాగుతున్న ప్రాంతానికి వెళ్లి హై లెవెల్ బ్రిడ్జి పనులను త్వర త్వరగా పనులు జరపాలని ప్రజలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు బ్రిడ్జ్ నిర్మాణం కాకపోతే చాలా ఇబ్బందిగా ఉంటుందనిఆయన అన్నారు నిర్మాణంలో జాప్యం జరుగుతుందని ఆరోపిస్తూ లింగన్నపేట బ్రిడ్జి నిర్మాణం కోసం గత ప్రభుత్వంలోని 17 కోట్ల నిధులు మంజూరు కాగా తర్వాత నిధులు కుదించినప్పటికీ పనులు మాత్రం మెల్లమెల్లగా సాగుచున్నాయి కొత్త బ్రిడ్జి కోసం ఆగమేఘాల మీద పాతాలో లెవెల్ బ్రిడ్జిని కూల్చివేసి తాత్కాలికంగా మట్టి రోడ్డు వేశారు అని కానీ మళ్లీ వర్షాకాలం వస్తే తాత్కాలికంగా వేసిన మట్టిరోడు కాస్త కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వర్షాకాలం రాకముందే కొత్త బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు బ్రిడ్జి నిర్మాణం పనులు తొందరగా చేపట్టకుంటే దశలవారీగా ఉద్యమాన్ని మరింత ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు

# 40 వ డివిజన్ ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడండి

**- వీధి కుక్కల స్వైర విహారం పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**





ప్రజా దివాస్

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ హనుమాన్ నగర్, కోతిరాంపూర్, తిరుమల నగర్, బాలాజీ నగర్ ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. 40 డివిజన్లో ఎక్కడబడితే అక్కడ పదుల సంఖ్యలో కుక్కలు తిష్ట వేస్తూ దారి వెంబడి వెళ్లే పాదాచారులపై, వాహనదారులను వెంబడించి ఎగబడుతూ పై పైకి వెళుతూ స్వైర విహారం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని కుక్కల బెడద వల్ల రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారని కుక్కలను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఉండడం వల్ల రోడ్లపై ప్రజలు వెళ్లడానికి భయపడుతున్నారని పిల్లలు ఇంటికి పరిమితమవుతూ భయాందోళన గురవుతున్నారని, రాత్రి వేళల్లో కుక్కల మొరుగుడుకు నిద్రాహారాలు మానాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలను ఏరి వేయుటకు మున్సిపల్ నుండి నిధులు కేటాయించి ప్రతి వీధిలో ఉన్న కుక్కలను వెంటనే వేరే ప్రాంతాలకు తరలించాలని పాఠశాల ప్రారంభాలకు సమయం దగ్గర పడుతున్నందున పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందని గతంలో చాలామంది కుక్కల దాడులకు గురి అయి ఆసుపత్రుల పాలయ్యారని, కుక్కలు కరిస్తే అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు కళ్లు తెరిచి 4ూ డివిజన్ సందర్శించి కుక్కలను ఏరి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మునిసిపల్ ముందు ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ

**- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్రావ్ గుమ్లాపూర్ సర్పంచ్ రావుట్ల స్రవంతి**



ప్రజా దివాస్

కోరుట్ల మండలం గుమలాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కోరుట నియోజకవర్గం కోరుట్ల మండలం గుంలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ వై అనుపరావు మరియు గ్రామ సర్పంచ్ రావుట్ల స్రవంతి - కాంత్,ఉపసర్పంచ్ అరుణ్ రావు, యాదగిరి శ్రీనివాసరావు, యాదగిరి భాస్కరరావు,గ్రామ వార్డు మెంబర్లు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్ జోగిన్ పల్లి సర్పంచి గడ్డం తిరుపతిరెడ్డి,పైడిమాడుగు సర్పంచ్ బడుగు భూమేష్, సీనియర్ నాయకులు అంబాల సుదర్శన్, తోటలింగారెడ్డి, సుధవేని మహేష్, ఎర్ర రాజేందర్, బొలిశెట్టి రాజేందర్,సంకు నరేందర్, విట్టల్,రాజేందర్ రెడ్డి, గంగ నరసయ్య, ప్రశాంత్, రమణ,సంతోష్,విజయ్, వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బిజెపి మరియు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీజేఎస్ ఆర్టీసీ జేఏసీ పిలుపుమేరకు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన



ప్రజా దివాస్

ఈరోజు ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆర్టీసీ కార్మికులను వెంటనే ప్రభుత్వం లో విలీనం చేయాలని జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సీఎం గారు అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని ఎర్ర బ్యాడ్జీలతో ఆర్మూర్ డిపో ముందు డిమాండ్స్ డే లో భాగంగాకార్మికులు నిరసన తెలిపినారు ఇందులో ఆర్మూర్ జేఏసీ చైర్మన్ జి రమేష్ వైస్ చైర్మన్ కే రవీందర్ డివిఎస్ చక్రవర్తి బోర్డు మెంబర్ రాజేశ్వర్ మరియు డ్రైవర్ కండక్టర్ సోదరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ మేధా ఫౌండేషన్ కు ధర్మాజీ పెట్ విద్యార్థి.ఎంపిక.




ప్రజా దివాస్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ధర్మాజీపేట శ్రీ మేధా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏప్రిల్ నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థి బల్ల సాయి ప్రణయ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత విద్య అభ్యాసానికి ఎంపికైనట్లు ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బత్తుల రవీందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా శనివారం ఆయన పాఠశాలలో మాట్లాడారు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ పూర్తయ్యే వరకు శ్రీ మేధా ఫౌండేషన్ బాధ్యత తీసుకుందన్నారు ఇటీవల పదవ తరగతిలో 537 మార్కులతో టాపర్ గా నిలిచిన తమ పాఠశాల విద్యార్థి సాయి ప్రణయ్ ఎంపిక అవ్వడం గర్వకారణం అన్నారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్ఎం ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# బీఆర్ఎస్ గెలుపు.. కాంగ్రెస్ బాట..

- గెలుపు బీఆర్ఎస్‌ది.. కొనసాగింపు కాంగ్రెస్‌లో..
- ప్రజల తీర్పుకు రాజకీయ మలుపు..
- అధికారానికి దగ్గర.. గెలిపించిన కార్యకర్తలకు దూరం..
- ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు దండే మిట్టల్ ఎక్కడ?..
- దండే విట్టల్ నిర్ణయంపై సర్వత్రా చర్చ..



ప్రజా దివాన్

బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన దండే విట్టల్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుండటం సిర్పూర్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కృషితో పదవి సాధించిన నాయకుడు ప్రస్తుతం అధికార కాంగ్రెస్‌కు దగ్గరవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. గెలుపు సాధించిన సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, పార్టీ సిద్ధాంతాలు, రాజకీయ నిబద్ధత వంటి అంశాలపై ఇప్పుడు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రజలు వ్యక్తిని మాత్రమే కాకుండా అతడు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీని, ఆ పార్టీ సిద్ధాంతాలను, విధానాలను కూడా నమ్మి ఓటు వేస్తారు. అలాంటి పరిస్థితుల్లో ఒక పార్టీ మద్దతుతో గెలిచి మరో పార్టీలో రాజకీయంగా కొనసాగడం ప్రజల విశ్వాసానికి అనుగుణమేనా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,మద్దతుదారులు ఈ అంశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల కోసం పోరాడాలనే సంకల్పం ఉన్న ప్రజాప్రతినిధి అధికార పార్టీతో రాజీ పడకుండా ప్రతిపక్షంలో ఉంటూ కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించగలడని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో తాగునీరు, రహదారులు, సాగునీరు, ఉపాధి, విద్య, వైద్యం వంటి సమస్యలపై అధికార పార్టీని నిలదీసి, ప్రజల పక్షాన గళం వినిపించడమే నిజమైన ప్రజాసేవ అని వారు పేర్కొంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించి, అవసరమైతే ఉద్యమాలు నిర్వహించి, అధికార పార్టీపై ఒత్తిడి తీసుకువచ్చి అభివృద్ధి పనులు సాధించడం ప్రజాప్రతినిధి బాధ్యత అని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అలాంటి పోరాట స్ఫూర్తి, రాజకీయ ధైర్యం, ప్రజల కోసం నిలబడే నిబద్ధత ఉంటే అధికారానికి దగ్గర కావాల్సిన అవసరం ఉండదని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కరించేందుకు, తమ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు నాయకులను ఎన్నుకుంటారని, అధికారానికి అనుకూలంగా వ్యవహరించడం కంటే ప్రజలకు అనుకూలంగా వ్యవహరించడమే ప్రజాప్రతినిధి ధర్మమని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. గెలిచిన తరువాత అధికార పార్టీతో సాన్నిహిత్యం పెంచుకోవడం వల్ల వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలు ఉండవచ్చేమో గానీ, ప్రజల ఆశయాలకు అది ఎంతవరకు న్యాయం చేస్తుందనే అంశంపై చర్చ జరుగుతోంది. బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన దండే విట్టల్, కాంగ్రెస్‌లో కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన రాజకీయ వైఖరిపై అనేక ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తాను గెలుపొందినప్పుడు తన వెనుక నిలిచిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ఓటర్ల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకున్నారా.? లేదా అన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రజల కోసం పోరాడే నాయకుడిగా నిలుస్తారా.? లేక అధికార రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తారా.? అన్న అంశం రానున్న రోజుల్లో మరింత స్పష్టమవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..

# గజ్వేల్‌లో 11.09 కోట్ల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ: మంత్రి వివేక్

ప్రజా దివాన్

గజ్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన 1,053 మంది కళ్యాణ లక్ష్మి, 56 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులకు కలిపి రూ.11.09 కోట్ల విలువైన చెక్కులను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం పంపిణీ చేశారు.గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ చైర్మన్ చందన, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే వేదికపై జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్లను కూడా మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. "ప్రజా పాలన ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోంది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కూడా అందిస్తున్నాం. ఇంటర్ కళాశాలల్లోనూ దీన్ని అమలు చేస్తాం. గజ్వేల్‌కు తెలంగాణ పబ్లిక్ స్కూల్‌తో పాటు 200 కోట్లతో యంగ్ ఇండియా స్కూల్ స్థాపిస్తున్నాం. దీంతో పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతుంది" అని తెలిపారు.వైద్యం విషయంలో రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా రోగులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ పొందే వారికి రూ.2,000 స్టైఫండ్ ఇస్తున్నామని, జర్మన్ భాష నేర్పించి విదేశీ ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మాట్లాడుతూ.. "జిల్లాలో 3,500 ఇళ్లు స్లాబ్ లెవెల్‌కు వచ్చాయి. వచ్చే నెల రోజుల్లో నియోజకవర్గానికి మరో 2,500 ఇళ్లు మంజూరు చేస్తాం" అని హామీ ఇచ్చారు. రబీలో 30% అధికంగా ధాన్యం దిగుబడి రావడంతో కొనుగోలులో సమస్యలు తలెత్తాయని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. మహిళలు ప్రభుత్వ కార్యక్రమాలకు ఇందిరమ్మ చీరలు ధరించి రావాలని సూచించారు.జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. "సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా



యంత్రాంగం పనిచేస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జిల్లా ముందుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని పక్కాగా అమలు చేస్తాం" అని తెలిపారు.ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ.. "కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని ప్రతి ఆరు నెలలకోసారి నిర్వహించాలి. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి" అని అధికారులను ఆదేశించారు. గజ్వేల్ బస్-బేను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని, ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌ను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు.

# మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

- దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు.
- జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.



ప్రజా దివాన్

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుధ్య సమస్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది. దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బంది కరవయ్యారు. ఎన్టీఆర్ నగర్ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136, 143 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. దీనికి తోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారులపైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. జిహెచ్ అధికారులు ప్రజల గోడును ఆలకించి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# గజ్వేల్‌లో రూ.2.56 కోట్లతో నిర్మించిన మోడల్ బస్ బే ప్రారంభం: మంత్రి వివేక్

ప్రజా దివాన్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో రూ.2.56 కోట్లతో నూతనంగా నిర్మించిన మోడల్ బస్ బేను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ చైర్మన్ చందన, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# బెస్ట్ అవలేబుల్ స్కిమ్ ను యధావిధిగా కొనసాగించాలి.

- ఇన్చార్జి మంత్రి గండం వివేక్ కు డిబిఎఫ్ వినతి...
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.

ప్రజా దివాన్

గజ్వేల్ మరియు జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవలేబుల్ స్కిమ్ కింద ఎంపికైన విద్యార్థులను యధావిధిగా స్కూల్ లలో కొనసాగించాలని ఆదివారం ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ గారు గజ్వేల్ కు వచ్చిన సందర్భంగా డిబిఎఫ్ అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ



సందర్భంగా మంత్రి గారి దృష్టికి గజ్వేల్ ప్రాంతంలో బెస్ట్ అవలేబుల్ స్కిమ్ కింద గతంలో ఎంపికైన విద్యార్థులను ఈ సంవత్సరం నుండి ప్రైవేట్ యజమాన్యాలు మీ పిల్లలను స్కూల్ లకు పంపకండి ఒకవేళ పంపితే ఫీజ్ మెత్తం చెల్లిస్తేనే చెర్చుకుంటాం లేకుటంటే మా స్కూల్ నుండి తిసుకెల్లండి అంటూ యజమాన్యాలు చెబుతున్న విషయాలను మంత్రిగారి దృష్టికి తిసుకెల్లడం జరిగిందన్నారు.దానితో పాటు ఇప్పుడు ఎంపికకాబోతున్న పిల్లలకు స్కూల్ లలో చేర్చుకునే విధంగా అదేశాలివ్వాలని కొరడం జరిగిందన్నారు.
దానికి మంత్రిగారు స్పందిస్తూ స్కూల్ యజమన్యాలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల్ అధ్యక్షులు చంద్రం,ఎడ్ల బాబు,సురేస్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మీ సురక్ష కార్యక్రమంపై అవగాహన

- మగ్బుల్ జాని, ఇన్స్పెక్టర్, నాగోల్



ప్రజా దివాన్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధి బండ్లగూడలోని ఇందు ఆరణ్య అపార్ట్‌మెంట్స్‌లో ఆదివారం "మీ సురక్ష" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మగ్బుల్ జాని హాజరై అపార్ట్‌మెంట్ నివాసితులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన "మీ సురక్ష" కార్యక్రమం ప్రాముఖ్యత, నమోదు, ధృవీకరణ విధానం, అత్యవసర సేవలు, మహిళలు,పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన, పోలీస్ సహాయక సేవలకు హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా ఉపయోగించాలో వాటి వినియోగంపై వివరించారు.ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, తమ ప్రాంత భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.శివనాగ ప్రసాద్, ఎస్ఐపి, పి.దశరథ, ఎస్ఐపి,సిబ్బంది బీసి-2 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌ను కొనసాగించాలి: మంత్రి వివేక్‌కు వినతి



ప్రజా దివాన్

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ ప్రాంతంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌ను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ప్రజా సంఘాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. "గత కొన్నేళ్లుగా ఈ పథకం ద్వారా పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో గజ్వేల్ ప్రాంతంలోని పాఠశాలలకు ఈ పథకాన్ని నిలిపివేయడం వల్ల వందలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గజ్వేల్ విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు భారం పడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.గజ్వేల్ ప్రాంతంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌ను తిరిగి అమలు చేసి, ప్రస్తుతం చదువుతున్న, కొత్తగా అర్హత పొందిన విద్యార్థులందరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.దీనిపై మంత్రి వివేక్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, జనసమితి జిల్లా అధ్యక్షుడు నిరుడు స్వామి, అంస ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ గజ్వేల్ ఇంచార్జి సునీల్ రాజ్, మాల మహానాడు జిల్లా నాయకుడు కోడకండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజ ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష. అప్పల ప్రసాద్ జి

- ఘనంగా అహల్యాబాయి జయంతి





ప్రజా దివాస్

గజ్వేల్‌లో నిర్వహించిన లోకమాత అహల్యాబాయి హోల్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ జీ ముఖ్య అతిథిగా పాల్గొని అహల్యాబాయి హోల్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహల్యాబాయి హోల్కర్ ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ మానసిక దృఢత్వంతో ప్రజలనే తన కుటుంబంగా భావించి ముప్పై మూడు సంవత్సరాలు రాజ్యాన్ని సమర్థవంతంగా పరిపాలించారని గుర్తు చేశారు. హిందూ సమాజం ఐక్యంగా ఉంటే భారతదేశం మరింత పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. కులాలు వేర్వేరు అయినప్పటికీ మనుషులంతా ఒక్కటేనని, పిల్లల్లో దేశభక్తి, దైవభక్తి పెంపొందించాలని పిలుపునిచ్చారు.

సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ అహల్యాబాయి హోల్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని, రైతుల సంక్షేమం కోసం చెరువులు తవ్వించడం, దేవాలయాల నిర్మాణం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆమె "లోకమాత"గా గుర్తింపు పొందారని అన్నారు.

సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ రుక్మిణి గారు మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన మహనీయురాలు అహల్యాబాయి హోల్కర్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సిద్దు, బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ హరిణ పవన్, సీనియర్ జర్నలిస్ట్ పి. వెంకటేశం, టీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు జి. నవీన్, వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురిని ఘనంగా సన్మానించారు.

# హెల్త్ కార్డు మార్గదర్శకాలు విడుదల చేశాకే వేతనాల్లో కోత పెట్టాలి: పీఆర్టీయూ





ప్రజా దివాస్

మర్కుక్: "ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌పై పూర్తి మార్గదర్శకాలు విడుదల చేశాకే వేతనాల్లో కోత విధించాలి. నిర్బంధంగా కాకుండా ఐచ్ఛికంగా, అవసరమున్న ఉపాధ్యాయులకు మాత్రమే వర్తింపజేయాలి" అని పీఆర్టీయూ మర్కుక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శ్రీనివాసరావు, తుమ్మ కుమార్ డిమాండ్ చేశారు. "ఉపాధ్యాయుల చిరకాల వాంఛ హెల్త్ కార్డు. అయితే ట్రస్ట్ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల అనుమతి లేకుండా, ఎటువంటి మార్గదర్శకాలు లేకుండా, దరఖాస్తు చేయించకుండానే డబ్బులు కట్ చేయడం ప్రభుత్వ అహంకార పూరిత పరిపాలనకు నిదర్శనం. రావాల్సిన డీఏలు, పీఆర్సీలు ఇవ్వకుండా, పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఈహెచ్ఎస్ పేరుతో విధానాలు ఖరారు కాకముందే డబ్బులు వసూలు చేయడం ఉపాధ్యాయ వర్గాలను మోసం చేయడమే" అని వారు మండిపడ్డారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం అసంబద్ధ వైఖరిని మానుకోవాలని, సరైన విధివిధానాలు ప్రకటించి హెల్త్ కార్డు అమలు చేయాలని కోరారు. "ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఏ ఆసుపత్రుల్లో, ఏ వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుందో ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా ప్రతి ఉపాధ్యాయుని బేసిక్ వేతనం నుండి 1.5 శాతం కోత విధించడం సరికాదు" అని పేర్కొన్నారు.

భార్యాభర్తలు ఇరువురు ఉద్యోగులైతే ఒక్కరికి మాత్రమే ప్రీమియం చెల్లించేలా నిబంధనలు రూపొందించాలని, నిర్బంధ చెల్లింపు లేకుండా ఐచ్ఛికంగా అవసరమున్న వారికే పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉపాధ్యాయులంతా వ్యతిరేక కార్యాచరణకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా ఈపిఎల్ సీజన్-3 బహుమతి ప్రదానోత్సవము

ప్రజా దివాస్

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్‌లో నిర్వహించిన ఈ పిఎల్ సీజన్-3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమ కుమార్ , ఎఐసిసి కార్యదర్శి, కెజిఎఫ్ వ్యవస్థాపకులు & అధ్యక్షులు, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, అలాగే వి. జగదీశ్వర్ గౌడ్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ & టిపిసిసి ప్రధాన కార్యదర్శి,చందన్-ఇండియన్ క్రికెట్ ప్లేయర్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లు, రన్నరప్ జట్లు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ట్రోఫీలు, మెడల్స్ మరియు ప్రశంసా పురస్కారాలను అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులను విశేష ప్రతిభ, క్రమశిక్షణ మరియు క్రీడాస్ఫూర్తి ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడల పాత్ర






ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఉత్తమ వేదికను కల్పిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన యలమంచి ఉదయ్ కిరణ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు & చైర్మన్, మానస్ ముత్తవరపు , సిఓసిఇ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు, అలాగే కోచ్‌లు దివాకర్ మరియు విష్ణులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావూరి ప్రసాద్ , కట్ల శేఖర్ రెడ్డి , రవీందర్ రెడ్డి , నడిమింటి కృష్ణ , అశోక్ , మూర్తి , శ్రీ రావిపాటి వెంకటేశ్వర్లు , వెంకటేశ్వర్లు , బాబ్జీ, సత్యనారాయణ, సాంబయ్య , సాయి కృష్ణ , రవి కుమార్ , బాల సరస్వతి , నర్సింగ్లు , విజయలక్ష్మి , నరేందర్, చంద్రమౌళి , రావిపాటి కోటేశ్వరరావు , రఘునాథ్ ,గోపీనాథ్ , సుబ్బారాయుడు , రమణ ,శరత్ , సంజయ్ , వినోద్ , కృష్ణ , వాసు , భార్గవ్ , ఉదయ్, తేజ , రామ్ , నాని , సుబ్బారావు , రామ్మోహన్, వైభవ్, నవీన్ , నిశాంత్ , దివాకర్ , గిరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రీడాభిమానులు మరియు శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరి సహకారం, భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది. చివరగా విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేయడంతో పాటు ఘనమైన సంబరాల మధ్య కార్యక్రమం ముగిసింది. ఈపిఎల్ సీజన్--3 యువతలో క్రీడాస్ఫూర్తి, జట్టు భావన మరియు ప్రతిభను ప్రోత్సహించిన ఒక చిరస్మరణీయ క్రీడా ఉత్సవంగా నిలిచింది.

# నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలి.

- బెస్ట్ అవైలబుల్ స్కూలు గజ్వేల్ లో యథావిధిగా కొనసాగించాలి
- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్
- తెలంగాణ జన సమితి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి

ప్రజా దివాస్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని గజ్వేల్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ గడ్డం వివేక్ కి వినతిపత్రం ఇవ్వడము జరిగింది, ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్. చిప్పల యాదగిరి. నీరుడి స్వామి. బండారు దేవేందర్. మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు,కవులు కళాకారులు, మహిళలు పాల్గొని రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో కేసులు





ఎదుర్కొన్నవారు, జైలు శిక్ష అనుభవించినవారు, తమ విద్యా, ఉద్యోగ అవకాశాలను కోల్పోయినవారు నేడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది ప్రస్తుతం పేదరికంలో జీవిస్తుండగా, ఉద్యమంతో సంబంధం లేని వారు ప్రయోజనాలు పొందారని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన కార్యకర్తలను గుర్తించి వారికి ప్రత్యేక గుర్తింపు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమం కుల, మత, రాజకీయాలకు అతీతంగా సాగిందని, సబ్బండ వర్గాల ప్రజల ఐక్య పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని, ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంట, వారి ఆశయాల సాధన కోసం ప్రతి మండల స్థాయిలో ఒక కమిటీ వేయాలి మీకు తెలియజేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్. దళిత సంఘాల ఐక్య కార్యచరణ రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి. తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ( టీజేఎస్ ) నీరుడి స్వామి. హంస ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్. కొడకండ్ల నరసింహులు. సురేష్. ఉద్యమాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలు లేదు చూలు లేదు... ఈహెచ్ఎస్ కటింగ్ మొదలు: టీఎస్‌యూటీఎఫ్ ఆగ్రహం

ప్రజా దివాస్

"ఆలు లేదు చూలు లేదు... ఇహెచ్ఎస్ కటింగ్ మొదలు" అంటూ ఆర్థిక శాఖ అత్యుత్సాహాన్ని టీఎస్‌యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎస్.కె. వలి అహ్మద్ తీవ్రంగా ఖండించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదని, హాస్పిటల్స్‌తో ఒప్పందం కుదరలేదని, ప్యాకేజీ రేట్లు నిర్ణయించలేదని, డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వలేదని, ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపుపై జీవో ఇవ్వలేదని, అయినా మే నెల వేతనాల్లో 1.5% కోత విధించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) తప్పుబట్టింది. "విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు, ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారు?" అని వలి అహ్మద్ ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్‌లో నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటి దాకా వెబ్‌సైట్‌లో మార్పులు చేస్తూనే ఉన్నారని, వివరాలు పూర్తిగా తీసుకోలేదని తెలిపారు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలని, కానీ ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారని, ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రాలేదని పేర్కొన్నారు. "నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం ఖరీదైనందున ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయంపై ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సందేహాలను తొలగించి పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో హడావుడిగా వేతనాల్లో కోత విధించడం పలు అనుమానాలకు తావిస్తోంది" అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప




ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలను నిలిపివేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జీ. వెంకట్ కిరణ్, చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు రాంచంద్రం, రవీందర్, గజ్వేల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, నాయకులు వెంకటేశం, పాషా డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ ఏకపక్ష నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని వారు హెచ్చరించారు.

# మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ

ప్రజా దివాస్

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, మిరియాల ప్రీతమ్ మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళల సాధికారతకు తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల రాఘవరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , నర్నే శ్రీనివాస్ , సుబ్బారావు , త్రినాథ్ , కృష్ణ , పరదేశి నాయుడు , ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందించిన సహాయానికి మిరియాల ప్రీతమ్ కి, ట్రస్ట్ ప్రతినిధులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.








## టాక్సిక్ సెట్‌లో 'హాయ్, హలో' కూడా వద్దన్నారు: కియారా అడ్వాణీ


యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ఈ సినిమాలో కియారా అడ్వాణీ ఒక కీలక పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె .. టాక్సిక్ సెట్‌లో తన అనుభవాన్ని పంచుకున్నారు. సెట్‌లోకి అడుగుపెట్టగానే ఎవరికీ 'హాయ్, హలో' చెప్పొద్దని దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తనకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని నటి వెల్లడించారు."గీతూ ఒకసారి నాకు ఫోన్ చేసి.. 'రేపు నువ్వు సెట్‌కి రాగానే పూర్తిగా ఆ పాత్రలోనే ఉండాలి' అని అన్నారు. సాధారణంగా నేను సెట్‌లోకి రాగానే అందరినీ పలకరిస్తూ హాయ్, ఎలా ఉన్నారు, గుడ్ మార్నింగ్ అని చాలా ఉత్సాహంగా మాట్లాడే మనిషిని. కానీ ఆమె మాత్రం.. 'ఎలాంటి మర్యాదలు, పలకరింపులు వద్దు. నువ్వు నేరుగా ఆ క్యారెక్టర్ జోన్‌లోకి వచ్చేయాలి. నీ టీమ్‌తో సహా ఎవరికీ హాయ్, హలో చెప్పడానికి వీల్లేదు. పూర్తిగా నీ పాత్రకు సంబంధించే ఆలోచించాలి' అని చెప్పారు. ఆమెకు ఉన్న నిబద్ధత చూసి ఆశ్చర్యపోయా" అని కియార తెలిపారు.ఈ సినిమాలో తన పాత్ర కోసం కన్నడలో మాట్లాడటం కూడా తనకో పెద్ద సవాలుగా మారిందని కియార అన్నారు. ఎందుకంటే ఒకే సీన్‌ను మొదట ఇంగ్లిష్‌లో, ఆ తర్వాత కన్నడలో షూట్ చేసేవారని తెలిపారు. షూటింగ్‌కు ముందు రోజు రాత్రంతా కూర్చుని డైలాగులను బట్టీ పట్టాల్సి వచ్చేదని చెప్పారు. ఇక ఇందులో యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ నటిస్తున్నారు.

## వారణాసి స్టిల్స్ లీక్..జక్కన్న మౌనం



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.




## పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణెళిశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.




## రికార్డులు తిరగరాస్తున్న కరుప్పు

### 300 కోట్ల వసూళ్లను దాటిన మూవీ


తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.




## దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో రోమాచంకం

అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అది 'పెద్ది'లో రామ్ చరణ్ ఆడే నాలుగో ఆట: బొమన్ ఇరానీ



స్పోర్ట్స్ డ్రామాగా రానున్న 'పెద్ది'లో రామ్ చరణ్ మూడు గేమ్స్ ఆడుతాడని ట్రైలర్‌తో ప్రేక్షకులకు చెప్పేశారు. అయితే, ఈ సినిమాలో చరణ్ నాలుగో ఆట కూడా ఆడతాడని బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ తాజాగా చెప్పారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో బొమన్ ఇరానీ కీలకపాత్రలో నటించిన విషయం తెలిసిందే. జూన్ 4న 'పెద్ది' విడుదల కానుండడంతో టీమ్ వరుస ఇంటర్వ్యూలతో సినిమా విశేషాలు పంచుకుంటోంది. తాజాగా ఓ బాలీవుడ్ మీడియాతో చరణ్, జాన్వీ, బొమన్ ఇరానీ ముచ్చటించారు.

రామ్ చరణ్ మాట్లాడుతూ.. "పెద్దిలో చేసిన పాత్ర ఇప్పటి వరకూ నా కెరీర్‌లో చేయలేదు. అది పూర్తిగా భిన్నమైంది. ఈ సినిమాలో చాలా మందితో కలిసి నటించడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నాను" అని అన్నారు. ఇక 'పెద్ది'లో రామ్ చరణ్ నాలుగు ఆటలు ఆడతారని బొమన్ ఇరానీ చెప్పారు. ఇప్పటికే ట్రైలర్ లో కుస్తీ, క్రికెట్, రన్నింగ్ చూశారని.. దీంతో పాటు నాలుగో ఆట కూడా ఆడతారని, అదే డ్యాన్స్ అని అన్నారు. చరణ్ తన డ్యాన్స్‌తో అదరగొట్టాడని మెచ్చుకున్నారు. ఈ సినిమా కోసం రామ్ చరణ్ చాలా కష్టపడ్డారని తెలిపారు. గుర్తింపు కోసం ఎంత దూరమైనా వెళ్లొచ్చని 'పెద్ది' నిరూపిస్తుందని బొమన్ ఇరానీ అన్నారు.

**హీరోలకు ఉండే ఎంట్రీ సీన్: జాన్వీకపూర్**

'పెద్ది'లో జాన్వీ కపూర్ 'అచ్చియ్యమ్మ' పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఆ పాత్ర గురించి జాన్వీ మాట్లాడుతూ.. "అందరినీ శాసించే పాత్ర ఇది. దర్శకుడు దీని గురించి చెప్పగానే చాలా నచ్చింది. ఉత్సాహంగా అనిపించింది. అందరిపై ఆధిపత్యం చెలాయించాలనే చూస్తుంటుంది. అచ్చియ్యమ్మలో నాకు అదే నచ్చింది. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తుంటాయి. చిన్న పట్టణంలో పుట్టిన అమ్మాయిలకు బిడియం ఎక్కువగా ఉంటుంది. ఈ పాత్ర మాత్రం పూర్తి భిన్నంగా, బోల్డ్‌గా ఉంటుంది. ఈ సినిమాలో నా ఎంట్రీ సీన్ చాలా ఆకట్టుకుంటుంది. సాధారణంగా అలాంటి సీన్స్ హీరోలకు ఉంటాయి" అని తెలిపారు.